# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 08 జనవరి 2024


## మండెం లక్ష్మీ నరసింహస్వామి ఆలయ నిర్మాణానికి భూమిపూజ





**చిన్నమండెం, జనవరి 7(ప్రభాతవార్త):**

మండలంలోని దేవగుడిపల్లె గ్రామంలో జల్లావాండ్లపల్లె సమీపంలో మాండవ్యానది ఒడ్డున వెలసిన మహిమాన్వితుడు మండెం లక్ష్మీ నరసింహస్వామి ఆలయ నిర్మాణానికి ఆదివారం ఈఓ కొండా రెడ్డి ఆధ్వర్యంలో వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య భూమిపూజ జరిగింది. ఈ ఆలయ పునరు ద్ధరణకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. దాంతో ఇక్కడ ఉన్న పాత ఆలయాన్ని తొల గించారు. ఇందులో భాగంగా ఆదివారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో అధికారులు, భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఘనంగా సంజీవరాయ పొంగళ్లు

**పుల్లంపేట అర్బన్, జనవరి 7 ప్రభాతవార్త**



పుల్లంపేట మండలం తిప్పాయపల్లెలో వెలసి యున్న సంజీవరాయస్వామి దేవాలయం వద్ద సంజీవరాయస్వామి పొంగళ్లను ఆదివారం భక్తులు ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం సంక్రాంతి ముందు వచ్చే ఆదివారం సంజీవ రాయస్వామి పొంగళ్ల కార్య క్రమాన్ని నిర్వహిం చడం ఆనవాయితిగా వస్తోంది. పొంగళ్లు నిర్వహించే రోజు మహిళలు దేవాలయంలోకి నిషేధం. ఈ పొంగళ్లను పురుషులు మాత్రమే తయారు చేసి నైవేద్యం పెట్టాలి. మహిళలు బయట ఉండే స్వామివారిని దర్శించుకుంటారు. ఇక్కడ గతంలో ఓ వింతవ్యాధి సోకడంతో అప్పట్లో ఈ ప్రాంతానికి చెందిన పెద్దలు సంజీవరాయ విగ్రహాన్ని ఏర్పాటు చేసుకొని ఆయనను కొలవడంతో ఆ వింతవ్యాధినయమైందని, అందువల్ల అప్పటి నుంచి సంజీవ రాయస్వామి పొంగళ్ల కార్యక్రమాన్ని గ్రామస్థులు నిర్వహిస్తున్నారని పెద్దలు చెబుతారు. పొంగళ్ల కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి సీనియర్ నేత, నియోజకవర్గ కోఆర్డినేటర్ కొల్లం గంగిరెడ్డి, పుల్లంపేట ఎంపిపి ముద్దా బాబుల్‌రెడ్డి, ఇంకా పలువురు నాయకులు హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

# సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా సీఎం జగన్ పాలన

### సంబేపల్లె మండలం నారాయణరెడ్డిగారిపల్లెలో గడపగడపకు మన ప్రభుత్వం

### ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డికి జననీరాజనాలు





**సంబేపల్లె, జనవరి 7, ప్రభాతవార్త**

సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా జగన్ పాలన సాగుతోందని వైఎస్ ఆర్‌సీపీ రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. ఆది వారం సంబేపల్లె మండలం నారాయణరెడ్డిగారిపల్లె సచివాలయ పరిధిలో డీసీ ఎంఎస్ మాజీ ఛైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీపీ ఆవుల నాగశ్రీలక్ష్మి, సర్పం చుల సంఘ జిల్లా అధ్యక్షుడు చిదంబర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ గొర్ల ఉపేంద్రారెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ షేక్ వెంకట రామిరెడ్డి, బీసీ సెల్ నాగరాజు యాదవ్, వసంత, శ్రీనివాసులురెడ్డి, ఎంపీటీసీ రాజకుమారి, మండల జేసీఎస్ కన్వీనర్ వడ్డీ వెంకట రమణారెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వంలో పాల్గొన్నారు. కొత్తవడ్డెపల్లె పాలెంవాండ్లపల్లె, బీసీకాలనీ, కొండ వాండ్లపల్లె నారాయణరెడ్డిపల్లె, శ్రీనివాసపురం, పేయలవాండ్లపల్లె, సుద్దల వాండ్ల పల్లె, ఎర్రగుంట్ల హరిజనవాడ, మద్దిరవాండ్లపల్లెలో ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు రాని వారికి పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రజలు నీరాజనాలు పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అక్కచెల్లెమ్మలకు అండగా వైఎస్ఆర్ ఆసరా, పథకాలతో ఏ ప్రభుత్వం చేయలేని విధంగా అన్నింటిలోనూ పేదలు అన్ని వర్గాల ప్రజలు ఆనందంతో ఉన్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరసింహులు, తహసిల్దార్ మహేశ్వరబాయి, వైస్ ఎంపీపీ పొత్తూరి రవీంద్రనాయుడు, ఎంపీటీసీ శ్రీధర్ రెడ్డి, మండల వ్యవసాయ సలహా సంఘ అధ్యక్షుడు వాసుదేవరెడ్డి, ప్రతాప్ రెడ్డి, సర్పంచులు మోహన్, పాలవెంకటరమణనాయుడు, అంచల రామచంద్ర, రఘునాథరెడ్డి, అమరనాథరెడ్డి, మాజీసర్పంచ్ వెంకట రమణారెడ్డి, నాయకులు రఘు, హేయల శివశంకర్‌యాదవ్, రఘు, దేవరాజు, రాజా, మహబూబ్ బాషా, చెరువు కింద పల్లె అమర్‌నాథ్‌రెడ్డి, జేసీబీ ప్రతాప్‌రెడ్డి, లయన్ అశోక్‌రెడ్డి, భాను మూర్తి రెడ్డి, రమణ, దివాకర్, మల్లికార్జున, మౌలా, శ్రీనివాసులు నాయుడు, సిద్దయ్య నాయుడు, ఆంజనేయులు నాయుడు, గుర్రయ్య, రెడ్డయ్య పాల్గొన్నారు.

# వాళ్లకు ఖరారు...వీళ్లకు బేజారు...

### అధికార పార్టీలో గుసగుసలు...ప్రతిపక్ష పార్టీలో ఎదురుచూపులు...

**రాజంపేట జనవరి 7 ప్రభాతవార్త**



కొంతకాలంగా టికెట్ కోసం సందిగ్ధంలో తెర ముసుగులో ఉన్న అధికారి పార్టీకి చెందిన వైసీపీ అభ్యర్థిత్వం గత శుక్రవారం రాత్రి ఎట్టకేలకు ముసుగు వీడి తెరపైకి వచ్చింది. సిట్టింగ్ ఎమ్మెల్యే మేడా మల్లికార్జున రెడ్డికి టికెట్టు ఖరారు అయినట్లు అధిష్టానం నుంచి సంకేతాలు అందాయి. ప్రతిపక్ష పార్టీకి చెందిన అభ్యర్థులు ఎవరికి టికెట్ లభిస్తుందోనని బేజారు పడుతున్నారు. ఎదురుచూపులు చూస్తున్నారు. టికెట్ల విషయంలో తెలుగుదేశం పార్టీ చేస్తున్న జాప్యంతో ఆ పార్టీ అభ్యర్థుల్లో ఆందోళన మొదలైనట్లు సమాచారం. ఇదిలా ఉంటే అధికారి పార్టీకి చెందిన అభ్యర్థిత్వం ఖరారు కావడంతో ఆ పార్టీలో అంతర్గతంగా టికెట్ కోసం భారీ ప్రయత్నాలు చేస్తున్న నాయకులకు సంబంధించిన మద్దతుదారులు అసం తృప్తి వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.ప్రస్తుత పరిస్థితుల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 2024లో జరగబోయే సార్వత్రిక ఎన్నికల పట్ల ప్రత్యేక దృష్టి సారించడంతో చాలామంది సీనియర్లకే టికెట్ దక్కకుండా పోయే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. రాష్ట్రంలో మళ్లీ అధికారాన్ని వైసీపీ చేజిక్కించుకునేందుకు గెలుపు గుర్రాల కోసంంండు మూడు నెలలుగా అనేక సర్వేలు నిర్వహించి అభ్య ర్థుల ఎంపికలో రెండు మూడు జాబితాలు తయారు చేసుకున్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఇప్పటికే కొన్ని నియొజకవర్గ కేంద్రాల్లో ఎంత సీనియారిటీ ఉన్న సరే ప్రజలు మద్దతు లేని అభ్యర్థులకు సీటు ఇచ్చే ఉద్దేశ్యం జగన్‌కు లేనట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితంగా ఉన్న నాయ కులు చెబితే కొన్ని నియోజకవర్గల్లో కొంతమందికి టికెట్లు దక్కాయి. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు. ముఖ్యమంత్రి తానే స్వయంగా సర్వే రిపోర్టులను తెప్పించుకొని అభ్యర్థులను ఖరారు చేసుకోవడంలో సంసిద్ధమైనట్లు తెలుస్తుంది. రాజంపేట నియోజకవర్గంలో జనసేన తెలుగుదేశం పార్టీల సమ్మేళనంతో అభ్యర్థులు దాదాపు పది మంది వరకు ఉన్నట్లు తెలుస్తుంది. జనసేన, తెలుగుదేశం పార్టీ నాయకులు రాజంపేట అసెంబ్లీ స్థానం జనసేనకు దక్కుతుందని అనుకుంటున్నారు. ఈ మేరకు జనసేన పార్టీ నుంచి టికెట్ ఆశిస్తున్న వెల్లటూరు శ్రీనివాసరాజు గత శనివారం హైదరాబాదులో ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌ను కలిసి రాజంపేట స్థానం జనసేనకే వస్తుందని పవన్ కళ్యాణ్ ఆయనకు చెప్పినట్లు సమాచారం. అయితే రాజంపేట రైల్వేకోడూరు రెండు నియోజకవర్గాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులే బరిలో ఉంటారని జనసేన పార్టీ తెలుగుదేశం పార్టీకి మద్దతు పలికి గెలుపునకు కృషి చేస్తుందని సమాచారం. దీన్ని దృష్టిలో పెట్టుకొని తెలుగుదేశం అధిష్టానం ఎక్కడైతే ఇప్పటికే వైసీపీ అభ్యర్థులను ఖరారు చేసిందో, ఆ నియోజక వర్గాల్లో తెలుగు దేశం పార్టీ కూడా అభ్యర్థులు ఖరారు చేస్తే ప్రచారాలకు అందర్నీ కలుపుకొని పోయేందుకు సమయం ఉంటుందని అభ్యర్థులు అనుకుంటున్నారు. ప్రతిసారి ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల్లో ఆఖరి క్షణంలో అభ్యర్థులను ఖరారు చేస్తుంది. అయితే ఇపుడూ ఇదే పరంపర కొనసాగితే అభ్యర్థులు ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించడంలో ఆలస్యం జరగవచ్చనే సందేహం లేకపోలేదు. రాబోయే ఎన్నికల్లో ఎవరికి టికెట్ దక్కి ఎవరిని అదృష్టం వరిస్తుందోనన్న అయోమయంలో అభ్యర్థులు ఉన్నట్టు తెలుస్తుంది. ఇదిలా ఉంటే తెలుగుదేశం పార్టీ 2024లో జరిగే ఎన్నికలలో ఎలాగైనా అధికారాన్ని దక్కించుకొవాలన్నా గట్టి నిర్ణయంతో ఉన్నారు. ఇప్పటికె గత కొన్ని నెలల నుంచి తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ఓబులవారిపల్లి మండ లానికి చెందిన ఒక ప్రముఖ నాయకుడు వైసీపీ నుంచి తెలుగువేశం పార్టీ తీర్థం పుచ్చు కునేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు తెలిసింది. ఆయనకు నియోజకవర్గంలో ఆ పార్టీ అధిష్టానం ఒక సముచిత స్థానాన్ని అప్పగించినున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నాయకుడు రెండు రోజుల నుంచి రైల్వేకోడూరు నియోజక వర్గంలో పర్యటిస్తూ తీర్థం పుచ్చుకునే రోజుకు భారీ జనాన్ని సమీకరించేందుకు ఆయన కున్న బంధువర్గం, వైసీపీ కార్యకర్తలతో మంతనాలు కూడా జరుపు తున్నట్లు సమాచారం. అభ్యర్థుల పరిస్థితి ఇలా ఉంటే టీడీపీ అధిష్టానం వైసీపీ పార్టీ ఏ వర్గానికి చెందిన వారికి టికెట్ ఇస్తుందో చూసి అదే సామాజిక వర్గానికి చెందిన ప్రజాబలం ఉన్న నాయకుడిని బరిలోకి దించే ఆలోచనలో ఉన్నట్లు తెలు స్తుంది. అయితే వీలైనంత త్వరలో రాజంపేట నియొజకవర్గం టీడీపీ అభ్యర్థిని తెలుగుదేశం అధిష్టానం ప్రకటించబోతుందని కూడా తెలుస్తుంది. ఏదిఏమైనప్పటికీ ఆ పార్టీ టికెట్ కోసం ఎదురుచూస్తున్న రెండు నియోజకవర్గాలోని పదుల సంఖ్య ల్లో ఉన్న అభ్యర్థులు మాత్రం గత శుక్రవారం రాత్రి నుంచి కళ్లకు వత్తులేసుకుని ఎదురు చూస్తున్నట్లు తెలుస్తుంది.

# ప్రశాంత ఎన్నికలపై పల్లెనిద్ర

### కడప డిఎస్పి ఎస్ఎండి షరీఫ్



**సిద్ధవటం జనవరి 7 ప్రభాతవార్త**

కడప జిల్లా సిద్ధార్థ కౌశల్ ఆదేశాల మేరకు సిద్ధవటం మండలంలోని మాచుపల్లి గ్రామంలో శనివారం రాత్రి ప్రజాస్వామ్యంలో జరిగే ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో జరిగేలా పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని కడప డిఎస్పి ఎస్ ఎం డి షరీఫ్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మాదిరిగా కాకుండా ఇప్పుడు ప్రతి గ్రామంలో ఇంజనీర్స్ డాక్టర్స్ సైంటిస్ట్ ప్రభుత్వ ఇతర సంస్థలలో పనిచేస్తున్నారని అలాగే ఐఏఎస్ ఐపీఎస్ రాణించాలని తాను కోరుకుంటున్నానన్నారు ప్రతి గ్రామం ఒక కుటుంబంగా ఉండి ప్రశాంతత వాతవరణ్ణఓ రాబోయే ఎన్నికలను నిర్వహించుకోవాలని తమకు ఇష్టమైన నాయకులకు ఓటు వేసుకునే హక్కు రాజ్యాంగబద్ధంగా ప్రతి ఒక్కరికి ఉందన్నారు ఎవరి వ్యక్తిత్వాలకు భావాలకు వ్యతిరేకంగా నడుచుకొని విద్వేషాలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడి తద్వారా ఘర్షణల చోటు చేసుకుంటే తమ జీవితాలతో పాటు కుటుంబంలోని వ్యక్తుల జీవితాలు కూడా ఇబ్బందులకు గురి చేసిన వారు అవుతారని దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు స్నేహపూర్వకమైన వాతావరణంలో ఎలక్షన్ జరిగేందుకు కృషి చేయాలని అందులో భగంగానే పల్లెనిద్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు కడప జిల్లాలోనే చిన్న చిన్న గొడవలు ప్రారంభమై ఫ్యాక్షన్ కక్షలకు దారితీసి గ్రామ గ్రామాలే ఖళీ అయినవి మనమందరం చూస్తునే ఉన్నా మన్నారు ఎన్నికల సమయంలో చిన్న చిన్న గొడవలు గ్రూపు గొడవలకు దారితీసి పోలీస్ స్టేషన్లో ఇరువర్గాలు కేసులను పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ ఇటు ఆర్థికంగా అటు విలువైన సమయాన్ని నాశనం చేసుకోవడమే కాక చదువుకునే పిల్లల భవిష్యత్తు కూడా నాశనం చేసిన వారవుతారని వీటిన్నిటిని దృష్టిలో పెట్టుకొని ఎన్నికల సమయంలో గ్రామ ప్రజలందరూ స్నేహపూర్వకంగా నడుచుకోవాలన్నారు ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ ఉద్యోగులందరూ ఎలక్షన్ కమిషన్ ఆధ్వర్యంలో పనిచేయడం జరుగుతుందని ప్రజలు కూడా వారికి సహకరించి ప్రశాంతత ఎన్నికల వాతవరణాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రతితి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు పల్లె నిద్ర కార్యక్రమానికి వచ్చిన మాచుపల్లి గ్రామస్తులు మాట్లాడుతూ పెన్నా నది తీరాన పొలాలకు వెళ్లే దారిలో దర్గా సమీపంలో మందుబాబులు గొడవలకు ప్రేరేపితం చేస్తున్నారని తెలుపగా ఈ సమస్యను వెంటనే పరిష్కరిస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమాంలో సిద్ధవటం ఎస్సై పెద్ద ఓబన్న పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వైభవోపేతంగా

# శ్రీ గోదాదేవి శ్రీ మహాలక్ష్మీదేవి సమేత శ్రీ రంగనాధస్వామి కళ్యాణోత్సవం

### – హాజరైన అశేష భక్తజనం



వేదికపై శ్రీ గోదాదేవి,
శ్రీ మహాలక్ష్మీదేవి సమేత శ్రీ ప్రసన్న రంగనాథస్వామి



కళ్యాణోత్సవానికి హాజరైన ఆశేష భక్త జనం

**అన్నమయ్య ప్రతినిధి - ప్రభాతవార్త**

రాజంపేట తిరుప్పావై భక్త సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక తోట కళ్యాణ మండపంలో శ్రీ గోదాదేవి శ్రీ మహాలక్ష్మీదేవి సమేత శ్రీ ప్రసన్న రంగనాథ స్వామి కళ్యాణోత్సవం వైభవోపేతంగా జరిగింది. ఈ కళ్యాణోత్సవంలో వేలాదిగా భక్తజనం హాజరై భక్తిపారవశ్యంలో మునిగి తేలారు. ముందుగా గోమాత పూజ, తులసీపూజ, గీతా పారాయణం, ఎదుర్కోలు మహోత్సవం అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన శ్రీ గోదాదేవి శ్రీ మహాలక్ష్మీదేవి సమేత శ్రీ రంగనాథస్వామి పంచ లోహమూర్తులను వేదికపైకి చేర్చి సంప్రదాయబద్ధంగా కళ్యాణోత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణోత్సవం అనంతరం భక్తజనానికి ముత్యాల తలంబ్రాలతో పాటు లడ్డు ప్రసాదాన్ని, అన్నప్రసాదాన్ని నిర్వాహకులు అందజేశారు. కళ్యాణోత్సవానికి వేలాదిగా తరలివచ్చిన భక్తజనాన్ని అదుపు చేసేందుకు నిర్వాహకులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఈ కార్యక్రమంలో రాజంపేట తిరుప్పావై భక్త సేవా సమితికి చెందిన జి.సరిత, శ్రీకాంత్ స్టూడియో శ్రీధర్, తోట కళ్యాణ మండపం మేనేజింగ్ డైరెక్టర్ రేవంత్, నరేష్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం

### గ్రామ సచివాలయాన్ని, రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే చింతల

**వాల్మీకిపురం,జనవరి7ప్రబాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థతో గ్రామ స్వరాజ్యం సాధించవచ్చునని పీలేరు ఎమ్మెల్యే చింతల రామ చంద్రారెడ్డి అన్నారు. ఆదివారం ఆయన వాల్మీకిపురం మండలంలోని చింతపర్తి పంచాయతీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామ సచివాలయాన్ని, రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాన్ని ప్రారంభించారు. పేదలందరికి ఇల్లు కార్యక్రమంలో భాగంగా లబ్దిదారులకు ఇంటిపట్టాలు పంపి నీ చేశారు. ఈసంద్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జరిగిన అభి వృద్ధిని చూసి జగనన్నను ప్రతి ఒక్కరు మనసారా అబినందించి రెండోసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. మళ్లీ సంక్షేమ పథకాలు కొనసాగా లంటే జగనన్న రావాలన్నారు. చంద్రబాబు మాయమాటలు నమ్మి మోసపోవద్దని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఏపీఎండీసీ డైరెక్టర్ హరీష్‌రెడ్డి, ఎంపీటీసీ మల్లీశ్వరి, మండల కన్వీనర్‌నీళ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదివారం రాయచోటి పట్టణమునకు వచ్చిన సందర్భంగా రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లె రాంప్రసాధ్ రెడ్డిని ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు.




రాచమల్లు కాలనీలో కల్వర్టుకు ఎమ్మెల్యే భూమి పూజ ...2లో

స్మశాన స్థలం డాక్యుమెంట్ల రద్దు చేసుకున్న సర్పంచ్ భర్త, ఆయన సోదరులు ...2లో


# మూతపడ్డ అంగన్వాడీ కేంద్రాలు

### చిన్నారులకు అందని పౌష్టికాహారం

**రాయచోటి, జనవరి07, ప్రభాత వార్త :**



అన్నమయ్య జిల్లాలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు సమ్మె చేస్తుండడంతో అంగన్వాడీ కేంద్రాలు మూత పడ్డాయి. దీంతో చిన్నారులకు పౌష్టికాహారం అందడం లేదు. ఆటపాటలతో చదువు చెప్పేవారు లేక పిల్లలు, పౌష్టికాహారం అందించే వారు లేక గర్భవతులు ఇబ్బందులు పడక తప్పడం లేదు. అంగన్వాడీ సమ్మెకు దిగడంతో సరుకులు అందక లబ్దిదారులు ఇబ్బందులు పడుతున్నారు. పిల్లలను ఆటపాటలతో తీసుకెళ్లే టీచరు ఆయాలు లేకపోవడంతో చదువుకు దూరం అవుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. అంగన్వాడీ కేంద్రాల నిర్వహణ సచివాలయ సిబ్బంది ఆర్పీలకు అప్పజెప్పినా పూర్తి స్థాయిలో విధులు నిర్వహించ లేకపోతున్నారు. 15 రోజులకు ఒకసారి గుడ్లు, పంపిణీ చేసేవారు మొదటి 15 రోజుల్లో పంపిణీ జరగ్గా తర్వాత వీటి గురించి పట్టించుకునే నాధుడే కరువయ్యారు. పాలు సైతం ఆలస్యంగా రావడంతో లబ్దిదారులుకు అందని పరి స్థితి దీంతో ఆశించిన స్థాయిలో కేంద్రాలకు లబ్దిదారులు రావడం లేదు. మరోవైపు ఏయన్‌యంలకు అంగన్వాడీ కేంద్రాల బాధ్యత ఇవ్వడంతో వారు పర్యవేక్షణ అంతంత మాత్రమే అందుతున్నాయి. చిన్నారులకు 25గుడ్లు, బాలామృతం 2.5 కెజీ, పాలు 2.5 లీటర్లు, అందజేయాల్సి ఉంది. గర్భవతులకు, బాలింతలకు, అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులు బాలింతలకు బియ్యం మూడు కేజీలు, ఆయిల్ అరకేజి, గుడ్లు 25 పప్పు రాగిపిండి, రెండు కేజీలు, అటుకుటు, కేజీ ఖర్జూరం, అరకేజీ చిక్కీలు లచ్చుల పాలు, ఐదు లీటర్లు, అందజేయాల్సి ఉంది. అయితే ఇవి అందడం లేదని బాలింతలు గర్భవతులు వాపోతున్నారు. ఇకనైనా ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకొని గర్భవతులకు, బాలింతలకు అన్ని అందజేయాలని పలువురు కోరుతున్నారు.

## దివ్యాంగులకు దోమతెరలు పంపిణీ

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 7, ప్రభాతవార్త



పట్టణంలోని అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్‌లో లయన్స్ క్లబ్ గవర్నర్ ప్రొద్దుటూరు జొన్నల గడ్డ రామచంద్ర ప్రకాష్ రావు 75వ జన్మదిన సందర్భంగా ఆయన మన వడు అశుతోష్ మౌలి పవన్‌కుమార్ చేతుల మీదుగా నిరుపేద 75 మంది దివ్యాంగులకు దోమ తెరలు పంపిణీ చేయడం జరిగింది. జొన్నలగడ్డ రామచంద్ర ప్రకాష్‌రావు మాట్లాడుతూ ఆ దేవుడు చల్లగా చూడాలని గత 47 సంవత్సరాల నుంచి అనేక మందికి అనేక సేవా కార్యక్రమాలు లయన్స్ క్లబ్ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. ఆల్ ఆఫ్ యు దివ్యాంగుల సేవా సొసైటీ రాష్ట్ర కన్వీనర్ అఫ్జల్, గౌరవ అధ్యక్షులు చలపతిరావు మాట్లాడుతూ ప్రొద్దుటూరు పట్టణంలో ఆర్థికంగా వెనకబడిన దివ్యాంగులు చాలా మంది ఉన్నారని దివ్యాంగులకు సరైన జీవనోపాధి లేదు. అలాంటి వారికి లయన్స్ క్లబ్ చేయూత నిచ్చి ఆదుకోవాలని కోరడం జరిగింది. జొన్నలగడ్డ ఆశుతోష్ మౌలి, పవన్ కుమార్, సుబ్రమణ్యం, రామలింగేశ్వర, సత్యనారాయణ, కిరణ్‌కుమార్, లలిత గుప్తా, దివ్యాంగుల నాయకులు అబ్దుల్ రషీద్, సంజీవ్, హనుమంతు, సావిత్రి, లక్ష్మీదేవి, జాషువా పాల్గొన్నారు.

## స్మశాన స్థలం డాక్యుమెంట్ల రద్దు చేసుకున్న సర్పంచ్ భర్త, ఆయన సోదరులు

రామాపురం, జనవరి 7, ప్రభాతవార్త:



అన్నమయ్య జిల్లా రామాపురం మండలం గువ్వల చెరువు గ్రామం సర్వే నంబరు 97లో 0.61 సెంట్లు భూమి స్మశానంలో (పట్టా భూమి) ఉంది. ఈ భూమిని ఆ గ్రామ సర్పంచ్ భర్త శివయ్య ఆయన అన్నదమ్ములు పేరు మీద స్మశాన స్థలాన్ని రిజిస్టర్ చేసుకొని భూ కబ్జాకు పాల్పడ్డారని శనివారం గువ్వల చెరువుకు చెందిన గ్రామస్థులు స్మశానం వద్ద నిరసన తెలిపారు. దీంతో సర్పంచ్ భర్త శివయ్య విషయం తెలుసుకొని ఆయన సోదరులతో కలిసి శనివారం మధ్యాహ్నం లక్కిరెడ్డిపల్లె రిజిస్టర్ కార్యాలయం వద్దకు వెళ్లి స్థలం సంబంధించిన ఎల్పీ నంబరు తప్పు పడడంతో మా పేరు మీద ఉన్న రిజిస్టరు డాక్యుమెంటును రద్దు చేశామన్నారు. అనంతరం ఆదివారం మండల కేంద్రంలో వారు విలేకరుల తో మాట్లాడుతూ గువ్వల చెరువు గ్రామం సర్వే నంబరు 97 సంబంధించి 2.50 సెంట్లు విస్తీర్ణం భూ ఉండగా గువ్వల చెరువు గ్రామం రెడ్డివారిపల్లెకు చెందిన మదరాసు పట్టాభి రామయ్య 1943లో గువ్వలచెరువుకు చెందిన ముస్లింలకు మకాన్ నన్నేమియా అబ్దుల్ రెహ్మాన్, ఫతే అహ్మద్ తదితరులకు 0.61 వారి పేరు మీద రిజిస్టర్ చేయించారు. ఇంకా ఈ భూమిలో ఈ సర్వే నెంబర్లలో షేక్ నూర్‌భానుకు 1.00 ఎకరా చేయించారు. స్మశానికి 0.61 సెంట్లు పోను మిగిలిన 89 సెంట్లు భూమిని మిగిలి ఉంది. అందులో 0.61 సెంట్లు మాత్రమే మేము రిజిస్టర్ చేయించుకున్నాము. ఇంకా 28 సెంట్లు మిగులు భూమి కింద ఈ విషయాన్ని గ్రామస్థులు గమనించక మాపై తప్పుడు ఆరోపణలు చేశారు. వీటి అన్నిటికీ కారణం సక్రమంగా ఎల్పీ నెంబర్లు వేసి ఉంటే ఇలాంటి తప్పులు జరగవని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌భర్త శివయ్య, విజయరాఘవులు, మల్లికార్జున పాల్గొన్నారు.

## ఘనంగా భైరవి దివ్య పూజ, శివంగ స్ఫూర్తి

కడప వైద్యవిభాగం, జనవరి 7, ప్రభాతవార్త



కడప నగరం మద్రాసు రోడ్డులోని విష్ణుప్రియ కల్యాణ మండలంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా భైరవి దివ్యపూజ శివంగ స్ఫూర్తి కార్యక్రమం ఘనంగా జరిగింది. కైలాస వాయిద్యం భక్తి శ్రద్ధలతో భక్తి భావంతో ఈ కార్యక్రమం జరిగింది. కోయంబత్తూరు నుంచి 17 మంది కళాకారులు వాయిద్య కళా కారులు రావడం వారు చేసిన భజనలు భక్తిగానాలు అక్కడ వచ్చిన వారిని ఆకట్టు కున్నాయి. అక్కడికి వచ్చిన వారందరూ భక్తి మార్గంలో భజనలు చేశారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు ఎస్ఆర్ డయాగ్నస్టిక్ ఫౌండర్ మోహన్‌రెడ్డి మాట్లా డుతూ కార్యక్రమంతో పాపవనం చేసుకున్నదని తెలిపారు. జనవరి 24 నుంచి 30వ తేదీ వరకు ఇన్నర్ ఇంజినీరింగ్ కార్యక్రమం తెలుగులో ధ్యాన మార్గంలో చేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఐటీఐ సర్కిల్ కెనరా బ్యాంక్ పైన కల్యాణ మండపంలో జరుగుతుందని తెలిపారు.

## అరాచక పాలనలో భాగస్వామ్యం కాకూడదనే రాజీనామా చేశా

– ఎమ్మెల్సీ రామచంద్రయ్య

కడప వైద్యవిభాగం, జనవరి 7, ప్రభాతవార్త



రాష్ట్రంలో ప్రజాస్వామ్య రాజ్యాంగ వ్యవస్థలు చిన్నాభిన్నమయ్యాయి. అరాచక పాలనలో భాగస్వామ్యం కాకూడదనే రాజీనామా చేశానని ఎమ్మెల్సీ రామచంద్రయ్య తెలిపారు. ఆదివారం ఆయన తన స్వగృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు. ఇంకా ఎమ్మెల్సీగా 3 సంవత్సరాలు పదవీ కాలం ఉన్నా రాజీనామా చేస్తున్నానన్నారు. ప్రజా జీవితంలో రాజీ పడకుండా బతుకుతున్నానని పేర్కొన్నారు. వైకాపాలో ఉన్నందుకు చాలా కాలం నుంచి అంతర్మథనం చెందానని ప్రజా జీవితంలో రాజీ పడకుండా బతుకుతున్నానన్నారు. ప్రజల ఆస్తులను కాపాడుకోలేకపోయామని తప్పిదాలను జగన్‌కు చెప్పడానికి అవకాశం రాలేదన్నారు. రాష్ట్రంలో ఏం జరుగుతుందో జగన్ చూసుకోవాలని పార్టీలో నుంచి బయటకు వచ్చామని స్క్రాప్ అంటున్నారని పార్టీలో చేరమని మా ఇంటి చుట్టూ తిగినప్పుడు స్క్రాప్ అని తెలియదా అని ప్రశ్నించారు. వందల కోట్ల ప్రజాధనం కోర్టులో కేసులకు దుర్వినియోగం చేస్తు న్నారు. రూ.12 లక్షల కోట్లు అప్పులు చేశారు. రాష్ట్రంలో ఆదాయం వచ్చే సెక్టార్ దెబ్బ తింది. కేసుల కోసం కేంద్రంతో రాజీపడి రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులు వదులుకున్నారు. సాధికారత సభల వల్ల ఎలాంటి ఉపయోగం లేదన్నారు.

## మరోసారి దాతృత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే రాచమల్లు

ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు 10సెంట్ల విరాళం

ప్రొద్దుటూరు, జనవరి 7, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పట్టణ ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయ మునకై పది సెంట్ల స్థలాన్ని విరాళంగా ఇస్తూ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఆదివారం అందుకు సంబంధించిన అగ్రిమెంట్ పత్రాలను వారికి అందించి మరోసారి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తమ కార్యాలయం నిర్మించుకోవడం కోసం స్థలం ఇప్పించాలని కోరారు అన్నారు. వారి కోరిక మేరకు చెన్నమరాజుపల్లె రోడ్డులోని ఆంజనేయ స్వామి విగ్రహం దగ్గర సుమారు 40లక్షలు విలువచేసే పది సెంట్లు స్థలాన్ని అందించామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లెల ఝుఝురూన్సీ రాణి, మండల అధ్యక్షులు సాన బోయిన శేఖర్‌యాదవ్ కౌన్సిలర్లు వైసిపి నాయకులు, ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు





కడప వైద్యవిభాగం, జనవరి 7, ప్రభాతవార్త

సంక్రాంతి సంబరాలు 2024 సందర్భంగా కడప రెడ్డి సేవా సమి తి పలు గ్రామీణ క్రీడలు సాం స్కృతిక కార్యక్రమాలను గత ఏడాది డిసెంబరు 17 నుంచి కబడ్డీ, కోలా టం, కర్రసాం, చెక్కభజన, బండలాగుడు పోటీలు, ముగ్గుల పోటీలను సమర్థవంతంగా నిర్వహించారు. ఆదివారం ప్రభుత్వ పురు షుల కళాశాల ఆవరణలో రాష్ట్ర స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలను నిర్వహించారు. ఈ పోటీలకు ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి 23 జతల ఎద్లు పాల్గొన్నాయి. ఉదయం పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలను మహబూబ్ నగర్, నల్గొండ, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, అనంతపురం, కడప జిల్లాల నుంచి వచ్చిన ఎద్ల జతలు పందేల్లో పాల్గొన్నాయి. ఈ పోటీలను తిలకించడానికి ఉమ్మడి కడప, అనంతపురం, కర్నూలు జిల్లాల నుంచి సుమారు 1800 మంది ప్రజలు పాల్గొని పోటీలను ఉత్సాహంగా తిలకించి ఆనందపడిపోయారు. పాల్గొన్న ఎడ్ల జతల వారికి అతిథులకు ప్రజలకు అల్పాహారం, రుచికరమైన మధ్యాహ్న భోజన విందును అందించడం జరిగింది. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా కడప ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డా.రవీంద్రనాథ్, వైవీయూ ఫిజికల్ డైరెక్టర్ డా.కె. రామసుబ్బారెడ్డి, రెడ్డి సేవా సమితి అధ్యక్షుడు నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి లెక్కల కొండా రెడ్డి, కోశాధికారి ఆదినారాయణరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పద్మప్రియ చంద్రారెడ్డి, కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి, మధుసూదన్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, రాఘవరెడ్డి, కడప జిల్లా రెడ్డి జన సంఘ్ అధ్యక్షుడు మద్దికె సుబ్బారెడ్డి ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ పోటీలు నిర్వహణకు ఆర్థిక సహకారం అందించినందుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. 17న యోగివేమన విగ్రహ విష్కరణ, సంక్రాంతి సంబరాల పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం ఘనంగా నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## ఉద్యమాన్ని అణచివేయడానికి ఎస్మా చట్టం

కడప ఎడ్యుకేషన్, జనవరి 7, ప్రభాతవార్త




రాష్ట్రంలోని ఉద్యోగులు, కార్మికులు చేస్తున్న ఉద్యమాన్ని అణచివేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన ఎస్మా చట్టాన్ని ఎత్తి వేయాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 26 రోజులుగా అంగన్‌వాడీ కార్యకర్తలు, 11 రోజులుగా మున్సిపల్ కార్య కర్తలు తమ న్యాయమైన డిమాండ్ల కోసం శాంతియుతంగా ఆందోళనలు చేస్తు న్నారని తెలిపారు. ఆందోళన చేస్తున్న వారితో చర్చించి వారి హక్కులను పరిష్కారం చేయాల్సిందిపోయి ఉద్యమాలను అనచి వేసే విధంగా ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం అన్యాయమన్నారు. ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం అన్యాయమన్నారు. వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు కార్మికులకు, ఉద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేని సందర్భంగానే అంగన్‌వాడీ మున్సిపల్ సమగ్ర శిక్ష కార్మికులు ఆందోళనబాట పట్టారన్నారు. భవిష్యత్తులో అంగన్‌వాడీ, మున్సిపల్, సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న ఉద్యమాల్లో పీఎస్‌యూఆర్‌వైఎఫ్ సంఘాల తరుపున ప్రత్యక్షంగా పాల్గొంటామని తెలిపారు. కార్యకమంలో ఆర్‌వైఎఫ్ నాయకుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఆవిష్కరించిన డీఈవో

రాయచోటి జనవరి 7, ప్రభాతవార్త




రాయచోటి పట్టణంలోని డైట్ కేంద్రంలో శనివారం ఏపీ టీచర్స్ ఫెడరే షన్(ఏపీటీఎఫ్) డైరీ క్యాలెండర్లను అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి పురుషోత్తం, ఏడీ ప్రసాద్‌బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అబ్బవరం హరిబాబు, శ్రీనివాసులు మాట్లాడుతూ ఏపీటీఎఫ్ అనేది 1947లో స్థాపించి ఉపాధ్యాయులకు ఎనలేని సేవలు అందించిందని అనేక పోరాటాలు, ఉద్యమాలు చేయడం వలన సాధించిన ఫలితాన్ని ఇప్పుడు అనుభవిస్తున్నామని చెప్పారు. కానీ ఇప్పుడు ఉన్న ప్రభుత్వాలు వాటిని కాలరాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ హక్కుల కోసం ఏపీటీఎఫ్ పోరాటాలకు ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని చెప్పారు. ప్రభుత్వం పీఆర్సీ బకాయిలు, డీఏ బకాయిలను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా జాయింట్ సెక్రటరీ చక్రవర్తి, కాళిదాస్, గుంజు కృష్ణయ్య, శ్రీనివాసులు, బద్దునాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ భీలు నాయక్, డైట్ లెక్చరర్స్ రెడ్డయ్య, నాగరాజు, శ్రీదేవి, డీసీవీ సెక్రటరీ నాగమునిరెడ్డి పాల్గొన్నారు.

## సంక్రాంతికి ముగ్గుల పోటీలు

మైదుకూరు జనవరి 07, ప్రభాత వార్త



మైదుకూరు మేధా డిఫెన్సు అకాడమీ నందు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాచమల్లు రవిశంకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జనవరి 13వ తేదిన సంక్రాంతి పండగ సందర్భంగా నియోజకవర్గ స్థాయి మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్నట్లు రవిశంకర్‌రెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు మెదటి బహుమతి 20వేలు, రెండవ బహుమతి 10వేలు,3వ బహుమతి 6వేలు,4వ బహుమతి 4వేలు,5వ బహుమతి 2వేల చొప్పున కన్సొలేషన్ బహుమతి కింద 20 మందిక ఒకరికి వేయ్యి రూపాయల చొప్పున అందజేయన్నుట్లు తెలిపారు. ముగ్గుల పోటీలలో గెలు పొందిన ప్రతి మహిళకు 15వందల రూపాయల విలువ గల ఒక చీర కూడ బహుమతిగా ఇవ్వడం జరుగుతుందన్నారు. చుక్కల ముగ్గులకు మాత్రమే బహుమతి ఇవ్వడం జరుగుతుందన్నారు. ముగ్గుల పోటీలలో పాల్గొను వారు 30 నిమిషముల ముందుగా రావాలన్నారు. 8686962135 లేదా 7675962135 నెంబరుకు పోను చేసి రిజిష్టరు చేసుకోవాలని తెలిపారు.

## ఎస్మా కాపీలను దగ్ధం చేసిన అంగన్వాడీలు

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 7, ప్రభాతవార్త



స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద 27వ రోజు ఆదివారం అంగన్వాడీలు ఎస్మా కాపీలు దగ్ధం చేసి నిరసన తెలియజేశారు. అనంతరం అంగన్వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీదేవి మాట్లాడుతూ అంగన్వాడీలు 27 రోజుల నుంచి సమ్మె చేస్తుంటే ప్రభుత్వం స్పందించకపోవడం సరైనటువంటి పద్ధతి కాదని ప్రజాపాలన కొనసాగిస్తా ఉందా లేక నిరంకుశ పాలన అవలంభిస్తున్నదని స్పష్టంగా కనబడుతుందని, బాలింతలు, గర్భవతులు, చిన్నపిల్లలు, అంగన్వాడీల సమ్మెతో ఎంతో ఇబ్బందులకు గురి అవుతున్నారు. వారు అడుగు తున్న న్యాయ మైన 26వేల వేతనాలు, పీఎఫ్, ఈఎస్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు, ఫేస్‌యాప్ రద్దు చేయాలని వారి డిమాండ్లకూ శాంతియుతంగా సమ్మెను ప్రభుత్వం వారితో చర్చించి విరమింప చేయాల్సింది పోయిపంతానికి పోతున్నది. ఇదే పరిస్థితి కొనసాగితే మార్చిలో నిన్ను కూడ ఇంటికి సాగనంపుతామని హెచ్చరించారు. నిరసనలో సిఐటీయూ కార్యదర్శి విజయ్‌కుమార్, ఏఐటీయూసీ నాయకులు విజయ, మంజుల, అంగన్వాడి యూనియన్ కార్యదర్శి సుబ్బలక్ష్మి, నిర్మళ, శివమ్మ, గురుదేవి అర్బన్ సెంటర్ల అంగన్వాడీలు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాచమల్లు భూమిపూజ

ప్రొద్దుటూరు, జనవరి 7, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండలం గోపవరం పంచాయతీ పరిధిలోని పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ఆదివారం భూమిపూజ చేశారు. ముందుగా యానాది కాలనీలోని క్రైస్తవుల స్మశాన వాటికకు వెళ్లే రహదారికి కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం నాలుగవ వార్డు విద్యాధరి స్కూల్ దగ్గర ద్వారకానగర్ రోడ్డు, పైప్‌లైన్ నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లగా క్రైస్తవులు స్మశాన వాటికకు వెళ్లేందుకు ఎన్నో ఇబ్బందులకు గురౌతున్న నేపథ్యంలో గత పాలకులు సమస్యలు పరిష్కాకం చేయకపోవడం బాధాకరం అన్నారు. మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి 25సంవత్సరాల సుదీర్ఘ పాలనలో కూడ ఈ సమస్య పరిష్కారం చూపకపోవడం సమస్యల పట్ల ఆయన చిత్తశుద్ధిని తెలియ జేస్తుందన్నారు. కేవలం రాజకీయ ప్రత్యర్థులను మట్టు పెట్టడంలోని ఆయన మక్కువ చూపుతారని ఎద్దేవా చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాసేవతోనే ప్రజాభిమానం పొందుతామన్నారు. క్రైస్తవుల విజ్ఞప్తి మేరకు 20లక్షల రూపాయలతో కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ చేశామన్నారు. నాలుగవ వార్డు ద్వారాకనగర్ రోడ్డు పైప్‌లైన్ నిర్మాణానికి విద్యుత్ స్థంబాలు 12లక్షలతో ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలకు మౌలిక వసతులు ఏర్పాటు చేయడంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుంటుందన్నారు. ప్రతిపక్ష టిడిపి కేవలం విమర్శలు తప్ప అభివృద్ధి చేసింది ఏమిలేదని ఎమ్మెల్యే విమర్శించారు. కార్యక్రమంలో గోప వరం సర్పంచ్ గద్దెమోషె,వైసిపి నాయకులు దేవిప్రసాద్‌రెడ్డి, కొండయ్య, మేరి పాల్గొన్నారు.

## రాచమల్లు కాలనీలో కల్వర్టుకు ఎమ్మెల్యే భూమి పూజ



ప్రొద్దుటూరు, జనవరి 7, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు మండలం చౌట పల్లె గ్రామ పంచాయతీ పరిధిలోని రాచమల్లు కాలనీలో కల్వర్టు నిర్మా ణానికి ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్‌రెడ్డి ఆదివారం భూమి పూజ చేశారు. కాలనీ ప్రజలు అసౌకర్యానికి గురవుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే రాచమల్లుకు ప్రజలు విన్నవించుకోగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ఆదివారం కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కాలనీ ప్రజలు ఎమ్మెల్యే రాచమల్లుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, వైసిపి నాయకులు మార్తల చంద్ర ఓబుళరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ ఓబుల్‌రెడ్డి కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీలో ప్రవీణ్‌రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 7, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు పులపాలక సంఘం పరిధిలోని మూడవ వార్డు సాయికుటీర్ రోడ్డు, ప్రకాష్‌నగర్‌లో ఆదివారం నిర్వహించిన బాబు ష్యూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో టిడిపి ఇంచార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సంధర్భంగా ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీ మేని ఫెస్టోలోని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణి చేశారు. కార్యక్రమంలో సుబ్రమణ్యం, రాజా, రాము, దొంతు కిరణ్‌కుమార్, కోగటం శేఖర్‌రెడ్డి, ప్రొద్దుటూరు పట్టన అధ్యక్షుడు ఈవి సుధాకర్‌రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మెన్ బండి విజయభాస్కర్‌రెడ్డి, విశ్వనాథరెడ్డి, రాష్ట్ర బిసి సెల్ కార్య దర్శి తాటి శ్రీనివాసులుయాదవ్, పొట్టిపాటి గంగాధర్, మోత్కూరు వెంకట సుబ్బయ్య, పాణ్యం సుబ్బరాయుడు, తమ్మిశెట్టి శ్రీనివాసులు, సుంకర వేణు గోపాల్, కోటా శ్రీదేవి, పల్లా లక్ష్మిదేవి, కృష్ణవేణి, మధు, పుల్లయ్య, జనసేన నాయకులు మురళీ, జీలాన్, ప్రణీత్ టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

ఖాజీపేట జనవరి 7, ప్రభాతవార్త

ఆదివారం ఉదయం ఖాజీపేటలోని జూనియర్ కళాశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లా స్థాయి పైన్సు పరీక్ష నిర్వహించారు. సమాజంలో మూఢనమ్మకాలను నిర్మూలించడమే జన విజ్ఞాన ప్రధాన ఆశయమని వక్తలు పెర్కొన్నారు. జిల్లా లోని 26 ప్రభుత్వ,15 ప్రైవేటు పాఠశాల నుండి విద్యార్థులు సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్నారు. దాదాపు 300 మంది విద్యార్థులు వారి తల్లితండ్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కార్యక్రమంలో జెవివి నాయకులు రాష్ట్ర కార్యదర్శి తవ్వ సురేస్,జిల్లా అధ్యక్షులు పోలంకి శ్రీనివాసులు, కార్యదర్శి బయన్న,రాష్ట్ర కమిటీ సభ్యులు దేవదత్త,రాజు సునీత,దేవిద్రాజు గుర్ల తదితరులు పాల్గొన్నారు.

## బధిర మహిళలకు ముగ్గుల పోటీలు

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 7, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ కడప అసోసియేషన్ ఫర్ డెఫ్ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ఆదివారం బధిర మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి కొత్తపల్లె సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి, పద్మశాలీ కార్పొరేషన్ చైర్మెన్ జింకా విజయలక్ష్మి, వికలాంగుల సంక్షేమశాఖ అధికారి శివరామకృష్ణారెడ్డి, లక్ష్మికిషోర్, బదిరుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర బధిరుల సంఘం ఇర్ఫాన్, ప్రధాన కార్యదర్శి అధ్యక్షురా ధనలక్ష్మి, ఆంధ్ర ప్రదేశ్ మదర్‌థెరిస్సా దివ్యాంగుల సేవాసమతి రాష్ట్ర అధ్యక్షుడు షాకీర్‌హుస్సేన్, డిస్టిక్ ఎన్జీఓస్ అధ్యక్షుడు శరత్, రత్నాలు, జనరల్ సెక్రటరీ శ్రీకాంత్, ప్రసన్న కుమార్, అమరావతి, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం

టీడీపీ పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు

సిద్ధవటం జనవరి 7 ప్రభాతవార్త



సిద్ధవదం హెడ్‌క్వార్టర్‌లోని దిగువపేట గ్రామంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారం భించిన తెలుగుదేశం పార్టీ రాజం పేట పార్లమెంట్ అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్‌రాజు యువత ఉత్సాహంతో క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొని ప్రతిభను కనపరచడం అభినందనీయమని, క్రీడలతోనే మానసిక ఉల్లాసం ఏర్పడుతుందన్నారు పెద్దఎత్తున బాణసంచా పేలుస్తూ, బ్యాండ్ వాయిద్యాలు మధ్య పూల వర్షం కురిపిస్తూ దారి పొడవునా ఘన స్వాగతం పలికిన యువత గ్రామ ప్రజలు రుణపడి ఉంటున్నారు. రాబోయే ఎలక్షన్‌లో టీడీపీ పార్టీని ఆదర్శించాలని ఆయన కోరారు వైసీపీ అరాచక పాలన కు చరమగీతం పాడి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించుకోవాలంటే చంద్ర బాబును ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై అన్ని విధాల అభివృద్ధి చేయాలంటే ఒక చంద్రబాబుకే సాధ్యమన్నారు. కార్యక్రమంలో జ్యోతి మోహన్ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ దశరథరామ నాయుడు, మాజీ జెడ్పిటీసీ చలమయ్య యాదవ్,ఒంటిమిట్ట మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ నాయుడు, మండల యువ నాయకులు గాలి సుబ్బయ్య, మాజీ ఎంపీటీసీ శ్రీనివాసులు నాయుడు, పార్లమెంట్ కార్యనిర్వహక కార్యదర్శి నాగమునిరెడ్డి,మాజీ సర్పంచ్ శీను యాదవ్, మాజీ ఎంపీటీసీ రాజేంద్రప్రసాద్ యువత, ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశం

కడప కార్పొరేషన్, జనవరి 7, ప్రభాతవార్త



ఏపీ రాష్ట్ర వైసీపీ ఆదేశాల మేరకు ఆదివారం వైఎస్ఆర్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు సి.హెచ్. వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఎస్సీ సెల్ జిల్లా విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన వైసీపీ జిల్లా అధ్యక్షుడు కడప నగర మేయర్ సురేష్‌బాబు సమావేశంలో మాట్లాడుతూ విజయవాడలో డా.బీఆర్ అంబేద్కర్ స్మృతివనంలో విగ్రహం 125 అడుగుల విగ్రహాన్ని జనవరి 19 తేదీన వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించడం జరుగుతుందన్నారు. విజయవాడలో 19న జరుగుతున్న కార్యక్రమానికి వైఎస్ఆర్ జిల్లాల నలుమూలల నుంచి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సంబంధించిన వారందరూ కులమతాలకు అతీతంగా డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. అనంతరం బద్వేలు ఎమ్మెల్యే డా.సుధ మాట్లాడుతూ అట్టడుగు బల హీన వర్గాల వారు రిజర్వేషన్ మంచి స్థానం కల్పించి మహిళలను కూడా రిజర్వే షన్లు కల్పించడం డా.బీఆర్ అంబేద్కర్‌ను స్మరించుకోవాలన్నారు. కార్యక్రమంలో అతిరథ మహారథులు, వైఎస్ఆర్ జిల్లా జడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు అఫ్జల్‌ఖాన్, సోషల్ వెల్ఫేర్ చైర్మన్ సునీల్‌కుమార్, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కార్పొరేటర్లు, కె.బాబు, ఆర్.చెన్నయ్య, మేసా ప్రసాద్ వైఎస్ఆర్‌సీపీ నాయకులు, మహిళా నాయకురాళ్లు, కోఆప్షన్ సభ్యురాలు బండి డీపీ సుబ్బమ్మ, రత్నకుమారి, జ్యోతి, కృష్ణవేని, బాబు, లక్ష్మీ నారాయణ, శ్యాంసన్, సునీల్, చిన్ని, చిన్నబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిల్పారామంలో కనువిందు చేసిన నృత్య ప్రదర్శనలు

కడప కార్పొరేషన్, జనవరి 7, ప్రభాతవార్త



కడప శిల్పారామంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో చిన్నారులు తమ డ్యాన్స్ ప్రతిభతో సందర్శకులను, వీక్షకులను అలరారించారు. ఆదివారం కడప శిల్పారామంలోని శిల్పకళా వేదికపై కడప జీఎంఆర్ ఇంగ్లీష్ మీడియం స్కూలు విద్యార్థులు కూచిపూడి, సినీభక్తి, పల్లె జానపద నృత్య ప్రదర్శనలు చేశారు. కార్యక్రమాన్ని శిల్పారామం పరిపాలనాధికారి శివప్రసాద్‌రెడ్డి పర్యవేక్షించారు. కార్యక్రమంలో జీఎంఆర్ స్కూలు కరస్పాండెంట్ మధుసూదన్‌రెడ్డి, విద్యార్థులు, వీక్షక ప్రేక్షకులు పాల్గొన్నారు.

## ఆళ్లగడ్డ సభను జయప్రదం చేయాలి

జమ్మలమడుగు, జనవరి 7, ప్రభాతవార్త



నంద్యాల పార్లమెంటు ఆళ్లగడ్డలో సభ పెట్టడం జరుగుతుందని ఆ సభను జయప్రదం చేయాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి పాణ్యం పరిశీలకులు జంబాపురం రమణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గణపం జయరామిరెడ్డి కోరారు. చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈనెల 9వ తేదీ పాణ్యం నియోజక వర్గంలోని గ్రామాలను తిరుగుతూ జగన్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేక పనులు చేస్తూ అందరినీ ఇబ్బందులుకు గురి చేస్తోందని వాటిని వివరిస్తూ సభను విజయ వంతం చేయాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## పూలే అవార్డు గ్రహీత లింగమూర్తికి సత్కారం

కడప వైద్యవిభాగం, జనవరి 7, ప్రభాతవార్త



జ్యోతిరావు పూలే సేవారత్న అవార్డు గ్రహీత బీసీ భవన్ సాధన రథసారథి బత్తల లింగమూర్తి ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ అసోసియేషన్ నాయకులు ఆదివారం ఆర్‌జీబీ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ బీసీల అభివృద్ధి కోసం అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ బీసీల అభివృద్ధి కోసం బీసీ భవన్ ఏర్పాటు చేసి అభివృద్ధికి పాటుపడుతున్న గొప్ప నాయకుడు లింగమూర్తి అని కొనియాడారు. కార్యక్రమంలో ఏపీజీబీ జనరల్ సెక్రటరీ డి.మహ్మద్ ఓబీసీ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ వెంకటరమణ, ఓబీసీ వెల్ఫేర్ అసోసియేషన్ మధుసూదన్, రాహుల్ తేజ్, రవి, మనోజ్, శివ, కృపాకర్ పాల్గొన్నారు.

## మీ పిల్లల్లో టాలెంట్ ఉందా...?

వెంటనే వీడియో తీసి పోస్టు చేయండి

– జీ తెలుగు డ్రామా జూనియర్స్ సీజన్-7 ఆడిషన్స్ ప్రారంభం

కడప వైద్యవిభాగం, జనవరి 7, ప్రభాతవార్త

తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సరికొత్త కార్యక్రమాలు అందించడంలో ముందుండే జీ తెలుగు ప్రతిభా వంతులను ప్రోత్సహించడంలోనూ తన పాత్ర పోషిస్తుంది. జీ తెలుగు ప్రతిష్టాత్మక కార్యక్రమం డ్రామా జూనియర్స్ సరికొత్త సీజన్‌లో వమీ ముందుకు వచ్చేస్తోంది. ఈ సారి తెలుగు రాష్ట్రాల్లోని పిల్లలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రతిభా వంతులైన పిల్లలకు అవకాశం కల్పిస్తోంది. 3 నుంచి 13 సంవత్సరాల వయసు పిల్లలకు ఇదే సువర్ణావకాశం. మీ పిల్లల్లోని ప్రతిభను గుర్తించి వారి భవిష్యత్తుకు బాటలు వేసేందుకు జీ తెలుగు మీకు అవకాశం అందిస్తోంది. డ్రామా జూనియర్స్-7 ఆడిషన్స్ జీ5.కామ్‌లో పోస్టు చేయాలి లేదా 9100054301, డ్రామా జూనియర్స్ సీజన్7అట్ జీమెయిల్.కాంకు పంపవచ్చని నిర్వాహకులు తెలిపారు. లిప్‌సింక్ ఉన్న వీడియోలు పరిగణలోకి తీసుకోబడవని గమనించాలన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స ప్రోత్సాహక తరగతులు

కలికిరి, జనవరి 7, ప్రభాతవార్త

కలికిరి జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆఫీసర్ డా.కె.అపర్ణ ఆధ్వర్యంలో యూత్ రెడ్ క్రాస్ వారి ప్రోత్సాహంతో కళాశాలలోని విద్యార్థులకు ప్రథమ చికిత్స అవగాహన కార్యక్రమం తరగతులు నిర్వహించారు. ఇందులో రెడ్ క్రాస్‌కు చెందిన సభ్యులు మెడికల్ ఆఫీసర్ డా.పి.విజయ్‌కుమార్, డిస్టిక్ సెక్రటరీ సహదేవ నాయుడు డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ చిరంజీవి, విద్యార్థులకు ప్రథమ చికిత్స అవగాహన ఏ సమయంలో ఎప్పుడు ఎక్కడ ప్రథమ చికిత్స ఏ విధంగా చేయాలి. ప్రథమ చికిత్స చేసేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.త్యాగరాజన్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.అపర్ణ వివిధ విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ సభ్యులు విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అనుమానాస్పద స్థితిలో యువకుడు మృతి

కలికిరి, జనవరి 7, ప్రభాతవార్త

కలికిరి మండలం పల్లవోలు పంచాయతీ తూర్పుపల్లి గ్రామస్థుడు గుర్రంకొండ వెంకటేష్ అలియాస్ వంశీ (19) ప్రస్తుతం కలికిరి శ్రీనివాస కాలేజీలో డిగ్రీ చివరి సంవత్సరం చదువుతున్నాడు. రోజు మాదిరిగానే ఆదివారం వారి వ్యవసాయ పొలం వద్దకు నడకకు వెళ్లి ఎంత సేపటికి ఇంటికి రాకపోవడం తో కుటుంబ సభ్యులు వెతుక్కుంటూ వారి పొలం వద్దకు వెళ్లగా అక్కడ వెంకటేష్ చనిపోయి బండపై పడుకొని ఉండగా గుర్తించారు. ఈ విషయం మృతుని తండ్రి గుర్రంకొండ కృష్ణమూర్తి కలికిరి పీఎస్‌కు అందిన సమాచారం రాబడి తన కుమారుని అనుమానాస్పద మృతిపై ఫిర్యాదు ఇవ్వగా కలికిరి ఎస్సై ఎస్‌కే రహీముల్లా ఆదేశాల మేరకు హెడ్ కానిస్టేబుల్ జె.రఫీ కేసు నమోదు చేసి కలికిరి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో మృతునిపై శవ పంచనామా జరిపి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై మధుసూదనాచారి తెలిపారు. తదనంతరం సంఘటనా స్థలాన్ని వాయల్పాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పి.సురేష్‌కుమార్ సిబ్బందితో కలిసి పరిశీలించారు.

# అంకాలమ్మకు బోనాలు సమర్పించిన అంగన్వాడీలు



మైదుకూరు జనవరి 7, ప్రభాతవార్త:

తమ సమస్యలు పరిష్కరించాలంటు అంగన్వాడీలు వినుత్నరీతిలో అంకాలమ్మకు బోనాలు సమర్పించారు, అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని తక్షణం ఎత్తి వెయాలని, సిపియం,సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు,ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను అత్యవసర సర్వీసు క్రింద చేర్చి వారిపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం దుర్మార్గపు చర్య అని వెంటనె ఏస్మా చట్టాన్ని ఉపసంహరించుకొవాలని సిపియం జిల్లా కార్యవర్గ సభ్యులు జి.శివకుమార్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి పి.శ్రీరాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చెశారు.అంగన్వాడీల సమ్మె 27వ రోజులో భాగంగా మైదుకూరు ప్రాజెక్ట పరిధిలోని అంగన్వాడీలు అంకాలమ్మకు భోనాలు పెట్టి వినూత్న నిరసన తెలిపారు.కడప రోడ్డులోని ధీక్ష శిభిరం నుండి రాయల్ సర్కిల్,పొట్టిశ్రీరాములు సర్కిల్ మీదుగా అంకాళమ్మ గుడి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.ర్యాలీ ముందు భాగాన భోనాలు ఏత్తుకొని బోనాలకు డిమాండ్లు అతికించి ప్లేకార్డులు పట్టుకొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా తమ డిమాండ్లను పరిష్కరించాలని నినాదాలు చెసుకుంటూ ర్యాలీ నిర్వహించారు. మా డిమాండ్లను నెరవేర్చేవిధంగా జగన్మోహన్ రెడి మనస్సు మార్చాలని బోనాలు సమర్పిస్తూన్నామన్నారు. ఈ సంధర్భంగా పి.శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్నట్లుండి అంగన్వాడీల సేవలు అత్యవసర సేవలుగా గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందని ఆగష్టు నెలలో ప్రభుత్వం ధృష్టికి తీసుకెళ్లినప్పుడు గానీ సెప్టెంబరు నెలలో ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామని చెప్పినపుడు గానీ అక్టోబరు నెలలో సమ్మెకెళ్తామని చెప్పినపుడుగానీ నవంబరు నెలలో సమ్మె నోటీసు ఇచ్చినపుడు గానీ గుర్తుకురాని అంగన్వాడీ సేవలు ఇప్పుడు గుర్తుకురావడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ఉపసంహరించుకొని జీవోనెంబరు 2నురద్దుచెసి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండు చెశారు.ఈ కార్యక్రమంలో ఎఐటియుసి నాయకులు శివరాం,సిఐటియు నాయకులు జహంగీర్ భాషా,బాలరాజు, థామస్,యూనియన్ నాయకురాళ్లు ధనలక్ష్మీ, భారతీ, చెన్నమ్మ, శ్యామల, సాయిలక్ష్మీ, రామతులసీ, ఖాజీపేట,బి.మఠం మండలాల అంగన్వాడీ వర్కల్లు,హెల్పర్లు పాల్గోన్నారు.

# ప్రేమాలయంలో అన్నదాన కార్యక్రమం

రామాపురం, జనవరి 7, ప్రభాతవార్త:



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డీవీ రమణయ్య 23వ వర్ధంతి సందర్భంగా ప్రేమాలయంలో ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వ్యవస్థాపక అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి తెలిపారు. అనంతరం దాత రాజేశ్వరి మాట్లాడుతూ డీవీ రమణయ్య 23వ వర్ధంతిని పురస్కరించుకొని ప్రజలకు ఉపయోగపడే సేవ చేయాలనే ఉద్దేశంతోనే ప్రేమాలయం ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే రాబోయే రోజుల్లో ప్రజలకు ఉపయోగపడే మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ఆ వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుమారుడు వంశీకృష్ణ కోడలు భారతి, మనవరాలు దేవీకృతిక మనవడు వెంకట కృష్ణ సాయి, ఆశ్రమం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం ద్వారానే ప్రజలకు న్యాయం



బద్వేలు, జనవరి7 (ప్రభాతవార్త ):

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే అభివృద్ధి జరిగిందని నేడు ఎక్కడే గాని అభివృద్ధిలేదని టీడీపీ మండల అధ్యక్షులు టీవీఎస్ రవి,మాజీ జడ్పీటీసీ మణ్యం రామిరెడ్డి, సుబ్బారెడ్డి, సాంబశివారెడ్డి , వీరారెడ్డి, పంగా నారాయణరెడ్డిలు అన్నారు. వనంపుల పంచాయతీ నందిపల్లె గ్రామంలో బాబు ష్యూరిటీ- భవిష్యత్తు గ్యారెంటీ అనే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రజలకు అన్యాయం చేస్తోందని ఒక్కరూపాయి ఇచ్చి రెండు రూపాయలు లాక్కునే దుస్తితి ఏర్పడిందని టీడీపీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందన్నారు. టీడీపీ మేనిఫెస్టో ఇప్పటికే ప్రజలలో ఆదరణ పొందడంతో స్పందన వస్తుందని వైసీపీ ప్రభుత్వంపై విసిగిపోయిన ప్రజలు ఎప్పుడు ఎన్నికలు జరిగినా టీడీపీకి ఓటేసేందుకు సిద్దంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరసారెడ్డి, వీరభద్ర, ఓబులేసు, ఈశ్వరయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైఎస్ కుటుంబాన్ని విమర్శించే స్థాయి లేదు

పులివెందుల, జనవరి 7, ప్రభాతవార్త :



వైఎస్ కుటుంబాన్ని విమర్శించే స్థాయి టీడీపీ నాయకుడు అక్కులుగారి విజయ్‌కుమార్‌రెడ్డికి లేదని వైఎస్ఆర్‌సీపీ యువజన విభాగం అధ్యక్షుడు పోరెడ్డి జశ్వంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం పులివెందులలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. విజయ్ స్థాయి తెలుసుకుని మాట్లాడాలని తెలిపారు. మున్సిపాలిటీలో నువ్వు కానీ, మీ నాయకులు కానీ ఒక వార్డు కూడా గెలవలేరన్నారు. అలాంటి స్థాయిలో ఉన్న మీరు వైఎస్ కుటుంబీకులపై విమర్శలు చేయడం మానుకోవాలని చెప్పారు. ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్న ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ఈ ప్రభుత్వంలో బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు గర్వంగా చెప్పుకుంటున్నారని తెలిపారు. జగనన్న అమలు చేస్తున్న పథకాలనే పేరుమార్చి తెదేపా మేనిఫెస్టోలో ప్రచారం చేసుకుంటున్నారన్నారు. 2024 ఎన్నికలలో ఎవరిస్థాయి ఏమిటో ప్రజలు నిర్ణయిస్తారని తెలిపారు. మీ అపద్దపు హామీలు ప్రజలు నమ్మరన్నారు. జగనన్న మళ్లీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకుడు ఓబులేసు పాల్గొన్నారు.

# వైద్యుడు నిర్లక్ష్యంగానే నా తల్లి మృతి చెందింది

వేంపల్లె, జనవరి 7, ప్రభాతవార్త :



వేంపల్లెలోని ప్రభుత్వాసుపత్రిలో వైద్యుడు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే నా తల్లి ఓబుళమ్మ (85) మృతిచెందినట్లు నారాయణ స్కూల్ కరస్పాండెంట్ నారాయణ రెడ్డి ఆరోపించారు. పాఠశాల కరస్పాండెంట్ నారాయణరెడ్డి ఆదివారం వేంపల్లెలో విలేకర్లతో మాట్లాడారు. ఆదివారం తెల్లవారుజామున తన తల్లి ఓబుళమ్మ బాత్ రూర్‌లో పడడంతో కుటుంబ సభ్యులు వేంపల్లెలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రోగి వచ్చిన వెంటనే నైట్ డ్యూటీలో ఉన్న వైద్యుడు సరైన సమయానికి రాకపోవడంతో సరైన చికిత్సలు అందలేదన్నారు. ఆసుపత్రిలో ఆక్సిజన్ కూడా లేకపోవడంతో ఇంటి నుండి తామే తీసుకువచ్చినట్లు తెలిపారు. అధిక డోస్ ఇంజక్షన్ వేయడం వల్లనే తన తల్లి చనిపోయిందని వైద్యుడిపై ఆయన ఆరోపించారు. వైద్యుడిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను ఆశ్రయించనున్నట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు విచారణ చేస్తామని పోలీసులు తెలిపారు.

# దోబి ఘాట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాచమల్లు

ప్రొద్దుటూరు, జనవరి 7, ప్రభాతవార్త:



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 2వ వార్డులోని రజకుల కోసం రూ.25లక్షలతో నిర్మించిన దోబిఘాట్‌ను ఆదివారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ రెండో వార్డు కౌన్సిలర్ ద్వార్శల భారతి విజ్ఞప్తి మేరకు రామేశ్వరం నుండి ఆర్టీపిపి వెల్లే దారిలోని పెన్నానదిలో 20లక్షల మున్సిపల్ నిధలతో ఆధునికమైన దోబి ఘాట్‌ను నిర్మించామన్నారు. దీంతో దాదాపు 72కుటుంబాల రజకులకు సమస్య పరిష్కారమైనట్లు తెలిపారు. గతంలో సోములవారిపల్లె గ్రామంలో ఉండే రజకుల కోసం దోబి ఘాట్ల నిర్మానానికి శ్రీకారం చుట్టింది తామేనని తెలిపారు. తాను కౌన్సిలర్‌గా ఉన్నప్పుడు మున్సిపల్ సమావేశాలలో దోబిఘాట్లకు అయ్యే విద్యుత్ బిల్లులను మున్సిపాలిటీ చెల్లించేలా పోరాటం చేసి సఫలీకృతం అయ్యామన్నారు. ప్రొద్దుటూరు పట్టణంలో పారిశుద్ధ్య కార్మికులు, రజక సోదరులు లేకపోతే అపరిశుభ్రంగా ఉంటుందన్నారు. వారి అవసరం తప్పనిసరి పట్టణ ప్రజలకు ఉందన్నారు. రజకులకు అవసరమైన దోబిఘాట్లను నిర్మించి మౌళిక వసతులు ఏర్పాట్లుచేస్తామన్నారు. వారి పేదరిక నిర్మూళనలో కూడ వైఎస్సార్ కాంగ్రేస్ పార్టీ ఉపయోగపడుతుందన్నారు. అనేక సంక్షేమ పథకాల ద్వారా లబ్ది చేకూరుస్తున్నామన్నారు. రజకులకు గతంలో ఇచ్చిన మాట మేరకు కళ్యాణమండపంకు అవసరమయ్యే 30సెంట్లు స్థలాన్ని తన సొంత నిధుల ద్వారా త్వరలోనే అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లె లక్ష్మీదేవి నాగరాజు, అధ్యక్షులు సానబోయిన శేఖర్‌యాదవ్, రాయలసీమ పోలీస్‌కంప్లైంట్ అథారిటి సభ్యులు కాకర్ల నాగశేశారెడ్డి, కౌన్సిలర్ ద్వార్శల భారతి, కోఆపరేటివ్ హౌస్‌బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు ద్వార్శల భాస్కర్‌రెడ్డి, వైసిపి యువనాయకులు ద్వార్శల గురునాథరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల సమ్మెపై ఎస్మా చట్టాన్ని ప్రభుత్వం విరమించుకోవాలి

## మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

ప్రొద్దుటూరు, జనవరి 7, ప్రభాతవార్త:

అంగన్వాడీల సమ్మెపై ఎస్మా చట్టాని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని మాజీ ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నెహ్రూ రోడ్డులోని ఆయన కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వరదరాజుల రెడ్డి మాట్లాడుతూ గత 25రోజులుగా ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీలపై ఈ ప్రభుత్వం ఎస్మా చట్టాన్ని ప్రయోగించడం చట్ట విరుద్ధం అన్నారు. అంగన్‌వాడి మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏ మాత్రం దయాదాక్షిణ్యం లేకుండా అంగన్‌వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించి కేసులు పెట్టడం, ఉద్యోగుల నుండి తొలగిస్తాం అంటూ అంగన్‌వాడీలపై జులుం ప్రదర్శించడం సరైన పద్ధతి కాదన్నారు. ఇప్పటికైన ఈ ప్రభుత్వం అంగన్‌వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి కోరారు. అంగన్‌వాడి మరియు మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఆయా యూనియన్‌లతో ప్రభుత్వం చర్చలు జరిపిన వారి డిమాండ్ పరిష్కారానికి ప్రభుత్వం అంగీకరించకపోవడంతో చర్చలు విఫలం అవుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను పరిష్కరించాలని ఆయన డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ సోమా బాలయ్య, ఘంటసాల వెంకటేశ్వర్లు, వద్ది ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్ష రంగంలో గొప్ప విజయం

## ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 7, ప్రభాతవార్త:

ఆదిత్య ఎల్1 ఉపగ్రహం తన గమ్యానికి చేరుకోవడం ప్రపంచ అంతరిక్ష రంగంలో మన దేశానికి గొప్ప విజయం అని ఉపాధ్యాయసంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సెప్టెంబర్‌లో ప్రయోగించిన ఈ ఉపగ్రహం సుమారు 15లక్షల కిలోమీటర్లు ప్రయాణించి గమ్యానికి చేరుకుందన్నారు. ఈ ఉపగ్రహం ద్వారా సూర్యుని రహస్యాలను చేదించే గొప్ప అవకాశం మన దేశానికి దక్కిందన్నారు. ఇంతటి ఘన విజయాన్ని అందించిన విశ్వశాస్త్రవేత్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. రాబోవు కాలంలో భారతదేశం అంతరిక్ష రంగంలో మరెన్నో సరికొత్త విజయాలను సాధిస్తుందని ఆయన జోస్యం చెప్పారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఖాజీపేట, జనవరి 7, ప్రభాతవార్త :



మండలం కేంద్రంలోని ఖాజీపేట జిల్లా పరిశత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1991-1992 సంవత్సారానికి చెందిన పదో తరిగతి విద్యార్థులు శుక్రవారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఖజీపేట జి ఏ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వపు విద్యార్థులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సారాల తర్వాత పూర్వ విద్యార్థులంతా ఒకే చోట కలుసుకోవడానికి మించిన ఆనందం ఇంకోటి లేదని,స్కూల్లో చదువుకునే రోజుల్లో జ్ఞాపకాలు గుర్తు చేసుకుంటే ఆ మధురానుభూతిలే వేరు అంటూ మట్లాడిన తీరు ఆనంద భాష్పాలను కలిగించిందని పూర్వ విద్యార్థులు అన్నారు. అనంతరం గురువులకు సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో సుంకు వెంకటేష్, మునింద్ర,బ్రహ్మానందరెడ్డి, సిద్ధారం ఖదిరుల్లా,చల్లా నాగేశ్వర రెడ్డి,బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న అంగన్‌వాడీ రిలే దీక్షలు

దువ్వూరు, జనవరి 7, ప్రభాతవార్త:



మండలంలోని స్థానిక తెలుగుగంగ బంగ్లాలో ఆదివారం అంగన్‌వాడీ ఆయాలు, కార్యకర్తలు నిరసన దీక్షలు చేపట్టారు. సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ అంగన్‌వాడీలపై ఎస్మా చట్టం ప్రయోగించడం దారుణమన్నారు. కడుపు కాలి జీతాలు పెంచాలని అడగడంతో ఇలా వేధించడం సరికాదన్నారు. వారి సమస్యలు తక్షణం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దాక్షాయణి, స్వర్ణ, ఆయేషా తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల ద్వారా మానసిక ఒత్తిడి దూరం

## - యూసీఐఎల్ ఎం.ఎస్.రావు

పులివెందుల రూరల్, జనవరి 7, ప్రభాతవార్త :



క్రీడల ద్వారా మానసిక ఒత్తిడి దూరం అవుతుందని యూసీఐఎల్ అధికారి ఎం.ఎస్.రావు పేర్కొన్నారు. ఆదివారం యూసీఐఎల్ సిబ్బంది ఆధ్వర్యంలో వివిధ విభాగాలకు నిర్వహించిన ఛాంపియన్ ట్రోఫీ క్రికెట్ మ్యాచ్‌లో భాగంగా మైనింగ్ వర్సెస్ మిల్ క్రికెట్ టీంల మధ్య పోటీలు జరగగా కిషోర్ భరత్ కెప్టెన్‌గా, శేఖర్‌బాబు వైస్ కెప్టెన్‌గా వ్యవహరించిన మైన్స్‌టీం ఆటలో అత్యుత్తమ ప్రతిభ కనపరిచి అన్ని విభాగాలలో ముందుండి ట్రోఫీని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా విన్నింగ్ టీంకు యూసీఐఎల్ అధికారి ఎం.ఎస్.రావు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటవిడుపు కార్యక్రమాలు మనిషికి నూతన ఉత్తేజాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తూ శారీరక శ్రమ ద్వారా ఉత్సాహవంతులు అవుతారన్నారు. సిబ్బంది సర్కార్, చంద్రశేఖర్, ఛటర్జీ, శ్రీకాంత్,వాసు పాల్గొన్నారు.

# తంబళ్లపల్లె రైతులు ప్రకృతి సేద్యంతో రారాజులుగా నిలవాలి



తంబళ్లపల్లె, జనవరి 7, ప్రభాతవార్త:

దశాబ్దాలుగా తంబళ్లపల్లె ప్రాంత రైతులు రసాయన వ్యవసాయంతో అభివృద్ధి చెంది రారాజులుగా నిలవడానికి తన పూర్తి సహకారం అందిస్తానని ఎన్నారై ప్రముఖ పారిశ్రామికవేత్త కొండా నరేంద్ర హామీ ఇచ్చారు. ఆదివారం పీటీఎం మండలం మదుమూరు సమీపంలోని తన వ్యవసాయ క్షేత్రంలో ఆయన ఆధ్వర్యంలో రైతు శిక్షణ సదస్సు వేలాది మంది రైతులతో విజయవంతమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాస్త్రవేత్తలో ఆయన ఆధ్వర్యంలో రైతు శిక్షణ సదస్సు వేలాది మంది రైతులతో విజయవంతమైంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాస్త్రవేత్త రిటైర్డ్ వైస్ చాన్సలర్ చౌడప్ప, రిటైర్డ్ పశుసంవర్ధక శాఖ ఏడీ గోపాల్‌రెడ్డి, జాతీయ రైతు పురస్కార గ్రహీత వెంకట రమణరాజు, గొర్రెల మేకల పెంపకం అధికారి నవీన్‌రెడ్డి, వ్యవసాయ ఉత్పత్తిదారుల సంస్థ అధికారి వాసుదేవరెడ్డి, హార్టికల్చర్ అధికారి మధుసూదన్‌రెడ్డి, దేశవాళీ ఆవుల పెంపకం అధికారి మోహన్ ప్రకృతి, ఆర్గానిక్ వ్యవసాయ నిపుణులు జగదీష్‌రెడ్డిలు రైతులతో మాట్లాడుతూ నేటి సమాజం రసాయన ఎరువుల వ్యవసాయంతో ఆర్థిక నష్టంతో పాటు ఆరోగ్యం ప్రాణ సంకటంగా తయారైందన్నారు. నాటి పూర్వీకులు జీవామృతం, కషాయాలు, వర్మీకంపోస్టుతో వ్యవసాయం గిట్టుబాటుతో పాటు ఆరోగ్యవదంతులుగా ఉండేవారన్నారు. ప్రకృతి వ్యవసాయంపై దృష్టి సారించి భూసారం కోసం గో ఆధారిత పంటలు వేసి అధిక దిగుబడులతో పాటు ఆరోగ్య సంరక్షణ జరుగుతుందన్నారు. ఈ రైతు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసి స్థానిక రైతుల ఆపద్బాంధవుడిగా కొండా నరేంద్ర నిలిచాడని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల నుంచి తరలివచ్చిన రైతులు ప్రకృతి వ్యవసాయం, దేశీయ, పశు సంపద పెంపకంపై శాస్త్రవేత్తల నుంచి పలు సలహాలు, సూచనలు తీసుకొని భవిష్యత్తులో ప్రకృతి వ్యవసాయ సాగుపై దృష్టి సారిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలతో పాటు నియోజకవర్గంలోని రైతులు, పశు పోషకులు తమ అనుభవాలను రైతులకు వివరించారు. ఈ రైతు శిక్షణ శిబిరానికి ఆరు మండలాల నుంచి శాస్త్రవేత్తలతో పాటు నియోజకవర్గంలోని రైతులు, పశు పోషకులు తమ అనుభవాలను రైతులకు వివరించారు. ఈ రైతు శిక్షణ శిబిరానికి ఆరు మండలాల నుంచి వేలాదిగా రైతులు తరలిరావడంతో వ్యవసాయ క్షేత్రం కళకళలాడింది.

# సనాతన ధర్మాన్ని ఎవరూ నాశనం చేయలేరు

బద్వేలు , జనవరి 7 (ప్రభాతవార్త ):



సనాతన ధర్మం కొన్ని వేల సంవత్సరాల క్రితం ఏర్పడిందని దీనిని ఎవరూ నాశనం చేయలేరని ఆర్ఎస్ఎస్ అధ్యక్షులు రామకోటిరాజు సమరసతా సేవా ఫౌండేషన్ జిల్లా ధర్మ ప్రచారక్ వెంకటరమణలు అన్నారు. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి కల్యాణమండపంలో సమరసతసేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సనాతన ధర్మంపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు సనాతన ధర్మం సంస్కృతి, సాంప్రదాయం గురించి ఎంతోమంది ధర్మప్రచారకులు వివరించడం జరిగింది. హిందూ దర్మం యొక్క పవిత్రతను కాపాడుతూ సనాతన ధర్మాన్ని ముందుకు తీసుకెళ్లడం జరుగుతుంది. విదేశీయులు మనదేశంపై దాడులు చేసి మన దేశ సంపదను ధ్వంసం చేసి మన మాతృమూర్తులను ఇబ్బందులు పెట్టి మతమార్పిడులు చేశారని, ఇది జరిగి వందల సంవత్సరాలు అయినప్పటికీ మన సనాతన ధర్మం దేశంలో ఊరూవాడ గ్రామగ్రా మాన కలిగి ఉందన్నారు. దీనిని పటిష్టం చేసేందుకు మనందరం కలిసికట్టుగా కంకణబద్దులై సమిష్టికృషిచేయాలని తెలిపారు.కార్యక్రమంలో వైసీపీ నాయకులు వెంకటేశ్వర్లు, రెడ్డిసేవాసంఘం అధ్యక్షులు గంగసాని సాంబశివారెడ్డి, శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయ చైర్మన్ బాదిరెడ్డి వెంకటరామిరెడ్డి, విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు కొండపల్లి సుభాష్, ఆర్ఎస్ఎస్ సుభాష్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డి, ఈశ్వరయ్య, తిరుమలరెడ్డి, సంజీవరెడ్డి, నాగేంద్ర , సురేష్‌కుమార్, వేణుగోపాల్‌రెడ్డి, శ్రీనివాసులు మురళి పాల్గొన్నారు.

# విద్యార్థుల చక్కటి విద్యకు విద్యాలయాలే దేవాలయాలు

## నరసింహారెడ్డి, రామక్రిష్ణారెడ్డిలు

రైల్వేకోడూరు రూరల్, జనవరి 7 ప్రభాతవార్త



బాల్యదశ నుంచి విద్యార్థులు చదివే విద్యాలయాలే దేవాలయాలు అని రైల్వేకోడూరు ఎంఇఒ-2 దార్ల సుందర్‌బాబు, విక్టరి పాఠశాల అధినేతలు నరసింహారెడ్డి, రామక్రిష్ణారెడ్డిలు అన్నారు. ఆదివారం పట్టణంలోని విక్టరి పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల తల్లిదండ్రుల ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాల్గొన్న విద్యార్థుల తల్లిదండ్రులు భారీఎత్తున పాల్గొని పాఠశాలలో విద్యార్థులు స్థితిగతులపై తల్లి దండ్రులు కూడా బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. విద్యాలయాలే దేవాలయాలుగా ఉంటూ చక్కటి విద్యతో పాటు క్రమశిక్షణ కూడా అలవరుచుకుని విద్యార్థులు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని అన్నారు. అనంతరం తిరుపతి నుండి వచ్చిన ఉత్తమ ఉపాధ్యాయులు మోటివేటర్ బాబును పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించారు.

# పేకాట, కోడిపందాలపై ప్రత్యేక నిఘా

## డిఎస్‌పి కేశప్ప

మదనపల్లెక్రైం, జనవరి 7 ప్రభాతవార్త :



మదనపల్లె సబ్‌డివిజన్ పరిధిలో పేకాట, కోడిపందాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు డిఎస్‌పి కేశప్ప తెలిపారు. ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వారం రోజులుగా పేటాక, కోడిపందాలపై వరసు దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ దాడుల్లో పలువురిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామన్నారు. ప్రతి ఏడాది సంక్రాంతి పర్వదినం పురస్కరించుకొని కొందరు నిర్వాహకులు కోడిపందాలు నిర్వహించడం జరుగుతుందతన్నారు. ఈ ఏడాది కోడిపందాలను పూర్తిస్థాయిలో అరికట్టడం కోసం ప్రత్యేకంగా అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేశామని తెలిపారు. పర్వదినం రోజు పట్టణ ప్రజలు ముందుస్తుగా తమకు సమచారం అందిస్తే వారి ఇంటిలో లాక్కుడ్‌హౌస్ మేనేజ్‌మెంటు సిస్టం ద్వారా సిసి కెమరాలు ఏర్పాటు చేస్తామన్నారు. కొత్తవారు ఎవరైనా సంచరిస్తుంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు.

# ప్రతి హిందువూ గర్వించేలా జైశ్రీరామ్ జెండా వితరణ

బద్వేలు రూరల్ , జనవరి 7 (ప్రభాతవార్త ):



ఆయోద్యలో ఈ నెల 22న శ్రీరాముని విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకుని ప్రతి హిందువు ఆనాడు నిర్వహించే పండుగను పురస్కరించుకుని నాటి కార్యక్రమం ప్రతిరోజూ గుర్తుంచుకునేలా శ్రీ చైతన్య ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కూరాకు వెంకటసుబ్బయ్య దాతల సహకారంతో ఏర్పాటు చేసిన జెండాలను పట్టణంలోని ద్విచక్రవాహనాలకు కడుతున్నారు. అయితే వారు చేస్తున్న సేవలను పలువురు అభినందిస్తున్నారు. ఈ నెల 22 వతేదిన జరిగే శ్రీరామ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నాడు ప్రతి హిందువు, తమ ఇంటిపైన మరియు ద్విచక్ర వాహనంపై కాషాయ జెండా ఉండాలనే ఉద్దేశ్యంతో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన జెండాలను తమ చేతుల మీదుగా అందించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.

# ఘనంగా కందుల రాజేశ్వరమ్మ జన్మదిన వేడుకలు




కడప, జనవరి 7 (ప్రభాతవార్త ):

కందుల గ్రూప్ విద్యాసంస్థల కోశాధికారి, సెక్రెటరరీ, కరస్పాండెంట్ కందుల రాజేశ్వరమ్మ 70వ జన్మదిన వేడుకలు కేఎల్ఎం మహిళా ఇంజినీరింగ్ కళాశాలలోఓపెన్ ఆడిటోరియంలో కలశాల కల్చరల్ విభాగం వారి ఆద్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలు సందర్భంగా విద్యార్థిని,విద్యార్థుల మధ్య కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్న వారికి విద్యార్థులు, కళాశాల సిబ్బంది సిబ్బంది పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మాతృమూర్తి పుట్టిన రోజు పురస్కరించుకొని "కలియుగం పట్టణం" సినిమాలోని తల్లి ప్రేమను ఉద్దేశించి ఒక పాట 'జో జో లాలి అమ్మా' అనే పాటను చిత్ర నిర్మాత డాక్టర్.కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని), దర్శకులు రమా కాంత్ రెడ్డి, రామా క్రియేషన్స్ ప్రొడ్యూసర్ జీ.మహేశ్వర్ రెడ్డి, అసోసియేట్ డైరెక్టర్ అభి, హీరో విశ్వ కార్తికేయ, మాతృమూర్తి పుట్టిన రోజు వేడుకల్లో బాగంగా ప్రోమో ఆడియోను ఈ రోజున ఓపెన్ ఆడిటోరియంలో విద్యార్థుల మధ్య వారికీ అంకితం చేస్తూ ఘనంగా లాంచ్ చేశారు. అనంతరం విద్యార్థులచే సాంస్కృతిక నృత్యాలను తిలకించి సంతోషంగా గడిపిన వారు అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేసి తల్లి తండ్రులకు, కళాశాలకు కీర్తిని తీసుకురావాలని పేర్కొంటూ మానవుని నిజ జీవితంలో ఏ వ్యక్తికైనా పుట్టిన రోజున శుభాకాంక్షలు మిత్రులు, శ్రేయోభిలాషుల నుండి పొందడం సంతోష దాయక పరిణామమని హర్షం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్,చిత్ర నిర్మాత డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని ), చిత్ర దర్శకులు శ్రీ రమాకాంత్ రెడ్డి, రమా క్రియేషన్స్ ప్రొడ్యూసర్ జీ. మహేశ్వర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.రామ్ ప్రకాష్ రెడ్డి, అసోసియేట్ డైరెక్టర్ అభీ, కే ఓ ఆర్ ఎం ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ వెంకట శివారెడ్డి, సెక్రెటరీ లికిత రెడ్డి, కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వి ఎస్ ఎస్ మూర్తి, కే ఎల్ మహిళా ఇంజిరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి.రత్నమ్మ, అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ పి.ప్రేమ్ కుమార్, వివిధ విభాగాదిపతులు, డీన్ లు, స్టూడెంట్ క్లబ్ కోఆర్డినేటర్ లీనా రాస్తాపూర్, కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ బీ.వీర శంకర్, సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం నాయకులతో రూపానందరెడ్డి మంతనాలు

రైల్వేకోడూరు రూరల్, జనవరి 7 ప్రభాతవార్త



రైల్వేకోడూరు నియోజకవర్గానికి చెందిన ముఖ్యులు కస్తూరి విశ్వనాథ్‌నాయుడు, ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర్‌నాయుడు, దివంగత టిడిపి నాయకులు కట్టా నారాయణయ్య కుమారుడు కట్టా బాలాజీ, కల్లా చలపతిలను ఆదివారం ముక్కావారిపల్లె గ్రామానికి చెందిన ముక్కా ఫౌండేషన్ అధినేత ముక్కా రూపానందరెడ్డి కుటుంబ సమేతంగా ప్రముఖులను కలుసుకుని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ రానున్న రోజుల్లో తెలుగుదేశంపార్టీ గెలుపు దిశగా వారు మంతనాలు చేసినట్లు తెలిసింది. ఏది ఏమైనప్పటికి ఆదివారం జరిగిన టిడిపి నాయకుల కలయక రానున్న రోజుల్లో తెలుగుదేశంపార్టీ భవిష్యత్తును తెలియజేయనున్నదని, రైల్వేకోడూరు పట్టణంలో చర్చణీయాంశంగా జరుగుతోంది. ఈ నెల 18న ముక్కా రూపానందరెడ్డి తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సమక్షంలో పార్టీలో చేరుతున్నట్లు రూపానందరెడ్డి వర్గీయులు తెలిపారు.

# వైసీపీలో చేరిన టీడీపీ నాయకులు




బద్వేలు రూరల్ , జనవరి 7 (ప్రభాతవార్త ):

బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు జ్యోతి బసు కాలనీని అంబేద్కర్ నగర్ 2ను ఎమ్మెల్సీ డీసి.గోవిం దరెడ్డి, ఎమ్మెల్యే సుధ, మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుందర రామిరెడ్డి ,కన్వీనర్ యద్దారెడ్డిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ సమక్షంలో 40 కుటుంబాలకు పైగా వైసీపీలోకి ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేల చేతుల మీదుగా పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డిసి.గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధిని చూసి పలువురు టీడీపీ నాయకులు వైసీపీలో చేరడం జరుగుతుందన్నారు. రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే జగన్‌తోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ డైరెక్టర్ కేశవరెడ్డి, మార్కెట్‌యార్డు చైర్మన్ పుత్తా లక్ష్మిదేవి , శ్రీరాములు, వైస్ చైర్మన్ నాగం సుబ్బారెడ్డి, అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు దుద్దుకూరి సత్యనారాయణ, ఓబుళరెడ్డి, తోపాటు వీరనారాయణరెడ్డి, పంగా చెన్నాక్రిష్ణారెడ్డి, ఏసీ. సుబ్బారెడ్డి, పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# రాజంపేటలో ఈనెల 28 నుంచి జాతీయస్థాయి కబడ్డీ పోటీలు

రాజంపేట అర్బన్, జనవరి 7 ప్రభాతవార్త

రాజంపేట మరో క్రీడా సమరానికి ఎంపికైంది. జాతీయ స్థాయిలో పలుమార్లు జూనియర్, సీనియర్ వాలీబాల్ పోటీలు నిర్వహించిన అనుభవంతో మరోసారి జాతీయస్థాయిలో కబడ్డీ పోటీలు నిర్వహించేందుకు కేంద్ర క్రీడా సాధికార సంస్థ రాజంపేటకు అవకాశం కల్పించింది. 67వ జాతీయస్థాయి అండర్-14 బాలికల కబడ్డీ పోటీలు ఈనెల 28 నుంచి 6 రోజుల పాటు జరగనున్నాయి. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం జాతీయస్థాయి పోటీల నిర్వహణకు ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో జిల్లా కలెక్టర్ జాతీయస్థాయి కబడ్డీ పోటీల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేసేందుకు సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం ఆర్‌డిఒ సభాభవనంలో జాతీయస్థాయి కబడ్డీ పోటీలపై ఆర్‌డిఒ జి.రామక్రిష్ణారెడ్డి అధ్యక్షతన సమీక్ష సమావేశం జరగనుంది. ఈ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జడ్‌పి చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ పోలా శ్రీనివాసులరెడ్డి, డిఎస్‌పి విఎన్‌కె చైతన్య, జిల్లా విద్యాశాఖ అధికారి పాల్గొనున్నారు. అంతేగాకుండా రాజంపేట మున్సిపల్ కమిషనర్, రాజంపేట, రైల్వేకోడూరు నియోజకవర్గాల మండల విద్యాశాఖ అధికారులు, వ్యాయామ ఉపాధ్యాయులు కూడా హాజరు కానున్నారు. ఏర్పాట్లపై చర్చించనున్నారు.

# ఎమ్మెల్సీ రామచంద్రయ్యను కలిసిన ఒంటిమిట్ట తెలుగుదేశం నేతలు

రాజంపేట అర్బన్, జనవరి 7 ప్రభాతవార్త

రెండు రోజుల క్రితం పార్టీలో చేరిన ఎమ్మెల్సీ సి.రామచంద్రయ్యను రాష్ట్ర కల్లుగీత ఆర్థిక సహకార సంస్థ మాజీ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య ఆధ్వర్యంలో టిడిపి నేతలు కలిశారు. కడపలోని ఆయన నివాసంలో రామచంద్రయ్యను కలిసి తెలుగుదేశంపార్టీలో చేరిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి దుశ్శాలువతో సన్మానించారు. ఒంటిమిట్టలో పర్యటించాలని వెంకటనరసయ్య ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నేతలు గాదె ఆదినారాయణ, బోదగల చంద్రబాబు, ఈడిగ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రేవిళ్ల మునిరత్నం, బాలాజీ, తెలుగుయువత నేతలు వినోద్‌కుమార్‌రెడ్డి, కొత్తపల్లె మల్లికార్జున్, మోదుగుల హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.